
ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం 3 -11-2025 | పేజీలు :5




**రామారెడ్డి నవంబర్ 02 (ప్రజా జ్యోతి)**

ఇటీవల కాలంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి,ఎవరికి వారే తమ ప్రయత్నాలు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. ఈ యొక్క ఉత్కంఠ చిలికి చిలికి గాలి వానలా ఢిల్లీకి చేరిందని సమాచారం ఇదే తరుణంలో కాంగ్రెస్ నాయకుల మధ్య సమన్వయం సయోధ్య సమకూర్చేందుకు ఇటీవల జిల్లాకు కాంగ్రెస్ అధిష్టానం ఇన్చార్జి బాధ్యతలను ఏఐసీసీ పరిశీలకులు రాజగోపాల్ కరోల కు అప్పగించడం జరిగింది. ఇదే క్రమంలో ఎవరికి వారే పోటాపోటీన వారి యొక్క అభ్యర్థ పోటీ పత్రాలను జిల్లా కేంద్రానికి నియమించిన స్పెషల్ ఇన్చార్జి కి కాంగ్రెస్ డిసిసి నామినేషన్ పత్రాలను సమర్పించుకున్నారు. అయితే ఈ మధ్యకాలంలో జరుగుతున్న వాడివేడి లో భాగంగా కామారెడ్డి కాంసెన్సీ కి గతంలో డిసిసి పదవి కొనసాగినప్పటికీ ప్రస్తుత తరుణంలో ఎల్లారెడ్డి కాంసెన్సీ కి ఈ యొక్క డిసిసి పదవి కేటాయించాలని కొందరు నాయకులు తాపత్రయం లో కాంగ్రెస్ నాయకుల ఆశాభావం. అయితే కామారెడ్డిలో సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ అలీ ప్రభుత్వ సలహాదారులుగా ఉన్నందున డిసిసి పదవి కామారెడ్డి కాంసెన్సీ నాయకులకి వరించే అవకాశాలు ఉన్నాయా..? లేక ఎల్లారెడ్డి కాన్సెన్సీ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు అనుచరులకు ఈ యొక్క డిసిసి పదవి అనుచరులకు అవకాశాలు ఉన్నాయని..? మరికొంతమంది ఆశ భావం వ్యక్తం చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం.

# సుదర్శన్ రెడ్డిని కలిసిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి

**ఇందల్వాయి. నవంబర్. 2:** ఇందల్వాయి మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి ఈరోజు. సుదర్శన్ రెడ్డి తన నివాసంలో క్యాబినెట్ హెూదా దక్కినందుకు. ముఖ్యమంత్రి సలహాదారులుగా నియమితులైనందుకు తన నివాసంలో కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు నాపై ఉంచిన ఈ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిజాంబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు రైతులకు మహిళలకు తోడుగా ఉండి. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మంచి పనులు ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానని ఆయన అన్నారు అనంతరం మాజీ ఎంపీపీ ఉమ్మడి గోపి ఆయన శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి. రోహిత్ గౌడ్. బాలు.మహిపాల్ నాయక్ పాల్గొన్నారు



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి

**ఇందల్వాయి, నవంబర్ 02,( ప్రజా జ్యోతి న్యూస్ ):** ఇందల్వాయి మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి హైదరాబాదులోని జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున సీ. ఏం రేవంత్ రెడ్డి గారి ప్రచార రోడ్ షో లో ఎర్రగడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ప్రచారంలో పాల్గొన్న ఇందల్వాయి మండలానికి చెందిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నవీన్ యాదవ్ గారు భారీ మెజారిటీతో గెలుస్తున్నట్లు ఆయన ధీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిపాల్ నాయక్, రోహిత్ గౌడ్, బాలు, తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగరబోతోంది...

**ప్రజలే కాంగ్రెస్ విజయం ఖాయం చేస్తున్నారు**

**రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి**



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 2 (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఘోష వినిపిస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శారది సొసైటీ, జనప్రియ కాలనీ, ప్రభాత్ నగర్ ప్రాంతాల్లో ఆయన ప్రజలతో భేటీ అవుతూ, ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో పాటు ఈ ప్రచారంలో నిజామాబాద్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ముప్పు గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, మోపాల్ మండల అధ్యక్షులు సాయిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపి, యూత్ నాయకులు ఉమ్మాజి నరేష్, మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ సాయిరెడ్డి, మాజీ జెడ్పిటిసి మోహన్, మాజీ సర్పంచులు భాగరెడ్డి, జనార్ధన్, చిన్న సాయిరెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకర్, యువ నాయకుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీర భద్రేశ్వరాలయం లో సామూహిక సత్య నారాయణ వ్రతలు

**సదాశివనగర్ నవంబర్ 2 (ప్రజాజ్యోతి) :** సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామం లోని శ్రీ వీరభద్రేశ్వరాలయంలో నవంబర్ 5 బుధవారం నుండి సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు శివ స్వామి తెలిపారు. ఉదయం 10:30 నుండి వ్రతాలను సిద్ధం చేసుకోవాలని పూజ అనంతరం భక్తులకు శివ సదన్ లలో అన్న ప్రసాద వితరణ ఉంటుందన్నారు. వ్రతలలో పాల్గొనే భక్తులు ఒకరోజు ముందే తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

# గాంధారి మండలంలో భారీ వర్షం- రైతుల ఆవేదన



**గాంధారి, నవంబర్ 2 (ప్రజాజ్యోతి):** గాంధారి మండల కేంద్రంతో పాటు గుర్జల్, వంద్రికల్, తిమ్మాపూర్, పోతంగల్, వెంకటాపూర్, ముదేల్లి, సర్వాపూర్, గౌరారం, మొండిసడక్ తదితర గ్రామాల్లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా రహదారులు చెరువుల్లా మారగా, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రైతులు అత్యవసరంగా పొలాల వద్దకు చేరుకొని ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి రక్షించే ప్రయత్నం చేశారు. ఇప్పటికే గత వర్షాలతోనే ధాన్యం తడవడంతో మొలకలు రావడం ప్రారంభమైందని, ఇలాంటి వాతావరణం కొనసాగితే తీవ్ర నష్టాలు తప్పవని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆపరేషన్ సింధూర్ పై అనుచిత వ్యాఖ్యలకు సీఎం చిత్రపటం దహనం..



**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 2. (ప్రజాజ్యోతి):** నిరసనగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ ఎక్స్ రోడ్ వద్ద ఆదివారం రేవంత్ రెడ్డి చిత్రపటం దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు మాట్లాడుతూ. గత రెండు సంవత్సరాల పాలనలో ఒక్క మంచి పని చేయకపోవడంతో ఓటు అడిగే మొఖం లేక రాష్ట్ర ముఖ్య మంత్రి సైనికులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఆపరేషన్ సింధూర్ నీ అవమానిస్తూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సమంజసం కాదు అని, జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో ఓటమి భయంతోనే రేవంత్ రెడ్డి బీజేపీ పై, కేంద్ర మంత్రులపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లోకి సరిహద్దు వివాదాలను, సైనికులను తీసుకు రావద్దు అని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇచ్చిన హామీ నీ ఒక్కటి నెరవేర్చలేదని అలాంటి కాంగ్రెస్ ఉప ఎన్నికల్లో గెలుపు కోసం ఆపసోపాలు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇస్రోజీవాడి లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కామారెడ్డి రూరల్ నవంబర్ 2 ప్రజా జ్యోతి :** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో డైరెక్టర్ పోచయ్య సొసైటీ కేంద్రాన్ని ప్రారంభించారు డైరెక్టర్ పోచయ్య మాట్లాడుతూ వడ్లు తేమ శాతం 16 17% ఉండాలన్నారు ఈ ఈ కార్యక్రమంలో ట్యాగ్ ఆపరేటర్ శివకుమార్ సొసైటీ ఇన్చార్జి శ్రీకాంత్ డైరెక్టర్ పోచయ్య కొత్త రాజు మాధనీ శంకర్ పద్య రెడ్డి చెట్కూరి ప్రవీణ్ గాండ్ల శ్రీనివాస్ కొత్త శంకర్ కదారి మైపాల్ చెట్కూరి ప్రణీత్ గాండ్ల తిరుపతి కోకట్ల రమేష్ ఎంకపల్లి అంజయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

**గాంధారి, నవంబర్ 2 (ప్రజాజ్యోతి):** గాంధారి మండల కేంద్రానికి చెందిన ఒడుసుల చిరంజీవి (30) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.ఎస్.ఐ. ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం ౹ చిరంజీవి కొంతకాలంగా మద్యానికి బానిసైనట్లు తెలిసింది. కుటుంబ సభ్యులు పలుమార్లు మద్యం మానుకోని పని చేయమని మందలించడంతో మనస్తాపానికి గురైన అతడు, అక్టోబర్ 31వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగినట్లు తెలిపారు.తర్వాత గమనించిన కుటుంబ సభ్యులు చిరంజీవిని ఎల్లారెడ్డి అశ్విని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో మృతి చెందినట్లు ఎస్.ఐ. ఆంజనేయులు వివరించారు.మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్. ఐ ఆంజనేయులు తెలిపారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని ఆయన తెలిపారు.

# షబ్బీర్ అలీ కి మంత్రి పదవి ఇవ్వాలి

**జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి**



**రామారెడ్డి నవంబర్ 02 (ప్రజా జ్యోతి):** పార్టీ ప్రాణంగా, సిద్ధాంతాలను నమ్ముకుని కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకునిగా ఉంటున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కి మంత్రి పదవి ఇవ్వాలని ఆదివారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక దశలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉపముఖ్యమంత్రి పదవి ఇస్తామని ఆఫర్ చేసిన పార్టీ మారకుండా,పార్టీ కోసం పని చేసిన షబ్బీర్ అలీ కి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి, మంత్రిని చేయాలని పేర్కొన్నారు. ఏ పదవులు ఉన్నా లేకున్నా పార్టీ కోసం తన కొన ఊపిరి వరకు పార్టీలోనే కొనసాగుతానని ఏనాడో ప్రకటించిన కాంగ్రెస్ సిద్ధాంతాలను నమ్ముకున్న నాయకుడు షబ్బీర్ అలీ అని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న లేకున్నా, పార్టీ కోసం పని చేసిన నాయకులకు తగిన పదవుల ఇచ్చి గౌరవించాలని, కష్ట కాలంలో పార్టీ కోసం ఎన్ని కష్టాలు పడ్డారో గుర్తించాలని సూచించారు. పది కాలాలపాటు పార్టీ అధికారంలో ఉండాలంటే కష్టపడిన వారిని గుర్తించాలని అధిష్టానాన్ని కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం.



**నాగిరెడ్డిపేట్,నవంబర్02(ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి 'ఆపరేషన్ సిందూర్'ను అపహాస్యం చేసే విధంగా మాట్లాడారని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని నాగిరెడ్డిపేట్ బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి ఆపరేషన్ సింధూర్ అపహాస్యం పాలు చేసే విధంగా పాకిస్తాన్ పై బాంబులేసే దమ్ము లేని బిజెపి జూబ్లీహిల్స్ ఎన్నికలలో ఓటర్ వార్మింగ్ బాంబ్ నిర్వహిస్తారా అని చెప్పి పాకిస్తాన్ కు మద్దతు ఇచ్చే విధంగా మాట్లాడుతూ ఈ దేశ సమగ్రతను సైనికులను కించపరిచే విధంగా ఒక సీఎం మాట్లాడటం రాష్ట్ర ప్రజలకి సిగ్గుచేటని,ఓట్ల కోసం దేశ సైనికుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దేశ సైనికులకు,ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేని యెడల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సీఎం ఇంటిని మరియు క్యాంప్ ఆఫీసును ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల హన్మాండ్లు,కిషన్,బీజేవైఎం మండల అధ్యక్షులు రాజా గౌడ్,బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రాజు,నాయకులు నరేందర్ రెడ్డి, విష్ణు,గోపాల్,విజయ్ గౌడ్,అనిల్ రెడ్డి,రాజు,సిద్ది రాములు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

**సదాశివనగర్ నవంబర్ 2 (ప్రజాజ్యోతి) :** జూబ్లీ హిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ సింధూర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఆదివారం బీజేపీ జిల్లా శాఖ పిలుపు మేరకు సదాశివ నగర్ మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఆర్మీ జవాన్లకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే తర్వాత జరగబోయే పరిణామాలకు సీఎం బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ పదాధికారులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా సవరణ ముసుగులో పౌరసత్వం రద్దు

౦ పౌరసత్వం తిరస్కరణ
౦ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్
౦ సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్, కేంద్ర కమిటీ




**రామారెడ్డి నవంబర్ 02 (ప్రజా జ్యోతి):** ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కేసు ఇప్పటికీ సుప్రీంకోర్టు (ఎస్సీ)లో పెండింగ్‌లో ఉన్నప్పటికీ, రెండోదాన్ని ప్రేక్షకుడిగా ఉంచి, మోడీ ప్రభుత్వం యొక్క కార్యనిర్వాహక విభాగంగా రూపాంతరం చెందిన భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ), ఇప్పుడు దానిని (ఎస్ఐఆర్ 2.0) 12 రాష్ట్రాలకు విస్తరించింది. డేటా అవకతవకలు మరియు విధానపరమైన అస్పష్టత మధ్య, మరణించిన, బదిలీ చేయబడిన మరియు నకిలీ ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితా నుండి శుద్ధి చేయడానికి ప్రారంభించిన బీహార్ ఎస్ఐఆర్, ఇప్పటికే ముస్లింలు, దళితులు, ఆదివాసీలు మరియు అన్నింటికంటే ముఖ్యంగా మహిళలను భారీగా మినహాయించడానికి లేదా తొలగించడానికి దారితీసింది. ఓటర్ల జాబితా నుండి తొలగించబడిన 65 లక్షల మంది ఓటర్లలో దాదాపు 55% మంది మహిళలు, అది కూడా, ప్రధానంగా ముస్లిం మహిళలు. ,దళితులు మరియు ఆదివాసీలకు చెందినవారు అధిక సంఖ్యలో ఉన్నారు! నిజమే, బీహార్‌లోని మొత్తం స్పెషల్ ఇంటెన్ రివిజన్(ఎస్ఐఆర్) ప్రక్రియ ఫలితం, ముస్లింలు అతిపెద్ద శత్రువులుగా భావించబడుతున్నారు. దళితులు మరియు మహిళలు మానవత్వం లేనివారుగా అమానుషంగా భావించబడుతున్నారు. అయితే ఈ చర్యలన్నీ ఆర్ఎస్ఎస్ యొక్క సైద్ధాంతిక ధోరణికి పూర్తి అనుగుణంగా ఉన్నాయి.

**బీహార్‌లోని అణగారిన కులాలు...!**

అణగారిన వర్గాలకు చెందిన పేద ప్రజలలో అత్యధికులకు రేషన్ కార్డులు, ఆధార్ మరియు ఓటరు గుర్తింపు కార్డులను మాత్రమే ఆధారాలుగా కలిగి ఉన్నారు. సాధారణంగా అందుబాటులో ఉన్న ఈ పత్రాలకు బదులుగా, బీహార్‌లోని లక్షలాది మంది పేద భారతీయ పౌరులకు అందుబాటులో లేని జనన ధృవీకరణ పత్రాలు, మెట్రిక్యులేషన్ సర్టిఫికెట్లు, ప్రభుత్వ ఉద్యోగ గుర్తింపు కార్డులు ఉ,పాస్‌పోర్ట్‌లు, ఆస్తి పత్రాలు మొదలైన 11 పత్రాలపై భారత ఎలక్షన్ కమిషన్ పట్టుబట్టడం వల్ల మరిన్ని పరిణామాలు ఉంటాయి. వాటిలో ముఖ్యమైనది వారి పౌరసత్వాన్ని నిరూపించుకోవడం. దీనిని పరిష్కరించడానికి, సుప్రీంకోర్టు (ఎస్ సి) ఆదేశాల మేరకు, సరైన దాఖలులో అడ్డంకులు మరియు డిజిటల్ నిరక్షరాస్యత కారణంగా, మినహాయించబడిన వారిని తిరిగి చేర్చడం చేపట్టినప్పటికీ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ద్వారా మినహాయించబడిన లక్షలాది మంది ఓటర్లు ఇప్పటికీ అధికారికంగా ప్రకటించిన జాబితాలో లేరు లేదా జాబితా వెలుపల ఉన్నారు. దీనితో సహా, పారదర్శకత లేకపోవడం మరియు విధానపరమైన వైఫల్యాల మధ్య, సారాంశంలో, భారత ఎలక్షన్ కమిషన్ (ఈ సి ఐ)తన అధికారాలను పౌరసత్వ ధృవీకరణ రంగానికి విస్తరిస్తోన్నది. సహజంగానే ప్రతి ఒక్క పౌరుడికి ఓటు వేయకూడదనే ప్రతి హక్కు కూడా ఉన్నది . పౌరసత్వం మరియు ఓటింగ్ రెండింటినీ కలపడం అనేది ఎంపిక స్వేచ్ఛ మరియు అసమ్మతి హక్కును ఉల్లంఘించడం. ఈ విధంగా, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్)ద్వారా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం పరిమిత అధికారాలు కలిగిన భారత ఎన్నికల సంఘం (ఈసి ఐ), పౌరసత్వ రంగంలోకి తనను తాను అతిగా అధికార పరిధిని విస్తరించుకున్నది. తద్వారా ఆర్టికల్ 326 కింద పౌరుల హక్కులను ఉల్లంఘిస్తోన్నది.

**వాస్తవానికి, దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంజెన్సీ..!**

రివిజన్( ఎస్ ఐ ఆర్) కోసం భారత ఎన్నికల సంఘం ని విడుదల చేయాలనే మోడీ ప్రభుత్వం నిర్ణయం, సుప్రీంకోర్టు ఇంకా దానిపై తుది నిర్ణయం తీసుకోలేదు. ఇది అన్ని పూర్వాపరాలను పూర్తిగా ఉల్లంఘించడం మరియు ఒక సాధారణ ఫాసిస్ట్ చర్య. అనేకమంది చెప్పినట్లుగా, ఇప్పటికే ఎత్తి చూపినట్లుగా, ఆర్ ఎస్ ఎస్ మరియు భాజపా తమ ఓటు బ్యాంకులుగా పరిగణించని వారిని అణచివేతకు గురైన వారిని, ప్రధానంగా మైనారిటీల హక్కులను తొలగించడంతో పాటు, ఈ దారుణమైన చర్య యొక్క అంతిమ ఫలితం జాతీయ పౌర పట్టికని ( ఎన్ఆర్ సిని) మారువేషంలో తీసుకురావడం మాత్రమే కాక మరియు వారికి పౌరసత్వాన్ని పూర్తిగా తిరస్కరించడం. ఉదాహరణకు, మునుపటి అన్ని ఓటరు జాబితా సవరణలలో (సాధారణంగా ఎన్నికలకు ముందు సారాంశంలో సవరణ అని పిలుస్తారు), ఇప్పటికే ఉన్న ఓటర్ల జాబితాలను సూచనగా తీసుకున్నారు. గత ఎన్నికల నుండి 18 ఏళ్లు పైబడిన వారిని జాబితాలో చేర్చారు. మరియు, ఈ పనిని నిర్వహించడం ఎన్నికల అధికారుల విధి. అయితే, ఇప్పుడు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కింద, పౌరులు తమకు అందుబాటులో లేని పత్రాల సమితి ద్వారా తమ గుర్తింపును నిరూపించుకోవాలని బలవంతం చేయడం ద్వారా, మోడీ ప్రభుత్వం చాకచక్యంగా జాతీయ పౌర పట్టిక (ఎన్ ఆర్ సి)ని దొడ్డి దారిన అమలుకు పూనుకున్నది. వాస్తవానికి, "డిఫాల్ట్‌గా పౌరసత్వం" జస్ సోలి నుండి "రుజువు ఆధారంగాపౌరసత్వం జస్ సాంగునిస్ కు పరివర్తన భారతదేశంలో హిందుత్వ మెజారిటీ ఫాసిజం యొక్క ఆవిర్భావంతో సమగ్రంగా ముడిపడి ఉంది.

# విశ్వకర్మ బీమా అమలు అమలు చేయాలి



**ప్రజా జ్యోతి నవంబర్ 2 నిజామాబాద్ జిల్లా :** అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ మహిపాల్ చారి విశ్వకర్మ బీమా అమలు. అమలు చేయాలి ఇటీవల విశ్వబ్రాహ్మణుల వరస ఆత్మహత్యలు.. కలవర పాటకు గురిచేస్తున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన ముందరాయి సత్యం.. మెదక్ జిల్లాకు చెందిన లష్కరి నరేష్ చారి.. వీరు మాత్రమే కాదు ఇంకా బయటకు రాని అప్పుల బాధతో ఎన్నో కుటుంబాలు ఆత్మహత్యలు.. విశ్వబ్రాహ్మణ చేతి కుల వృత్తులైన.. కమ్మరి.. వడ్రంగి. స్వర్ణకార. కంచరి. శిలాశిల్పం.. సంప్రదాయ కులవృత్తులపై ఆధారపడుతున్న వారికి విశ్వకర్మ బీమా పథకాన్ని అమలు చేయాలి.. కార్పొరేట్ వ్యవస్థ మల్టీ బ్రాండెడ్ కంపెనీలు.. కులవృత్తులు చేతి వృత్తులను జీవనోపాధి కొల్లగొడుతూ విశ్వబ్రాహ్మణులను జీవితాలని అగమ్య గోచరంగా ఆగమాగం చేసి ఉపాధి లేకుండా చేసి బ్రతుకులను ఆగం చేసినాయి... ప్రస్తుత కాలానికి సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడానికి ఆర్థిక స్థోమత లేక వారితో పోటీ పడలేక కుటుంబాలతో సహా ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు అనేకం... ప్రభుత్వాలు విశ్వకర్మల జాతీనీ చిన్నచూపు చూడడం మానుకోవాలి.. చనిపోయిన విశ్వబ్రాహ్మణులకు విశ్వకర్మ భీమా కచ్చితంగా అమలు చేయాలి.. అలాగే విశ్వకర్మలకు ?5000 పెన్షన్ ఇవ్వాలి.. విశ్వకర్మ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా మా విశ్వబ్రాహ్మణులకు చేయూత అందించి ఆర్థిక సహాయం అందించాలి... ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేలాఆర్థిక తోడ్పాటు అందించి విశ్వబ్రాహ్మణులకు అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం.. అలాగే విశ్వబ్రాహ్మణుల అన్ని సంఘాలు ఏకతాటి పైకి వచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మన హక్కులు సాధించే వరకు కలిసి ముందుకు నడిచి మన సంప్రదాయ వృత్తిని కాపాడుకొని అలాగే విశ్వబ్రాహ్మణ కులాలకు చేదోడువాదోడుగా ఉండి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలని అలాగే... ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించి విశ్వబ్రాహ్మణులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం..

# జూబ్లీహిల్స్ ప్రచారం చేస్తున్న డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి



**నిజాంబాద్ రూరల్: నవంబర్, 2 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తున్న రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులుహైదరాబాద్ జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో నిజామాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశానుసారంతో 364 బూతుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి భూత్ ఇన్చార్జి సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారాం రవి. ఈ ప్రచార కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి గొల్ల ఎర్రన్న, చిన్న వాల్గోట్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి జూబ్లీహిల్స్ లో ప్రచారం చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మునిపల్లి సాయరెడ్డి ..



**జక్రాన్ పల్లి , అక్టోబర్ 2 ప్రజా జ్యోతి :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో భాగంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆదేశానుసారం జక్రాన్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ %జఃబమీ% చైర్మన్ మునిపల్లి సాయ రెడ్డి , ఆదివారం , ఎర్రగడ్డ డివిజన్ , మోతి నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజన్న , మాజీ సర్పంచ్ చిన్న సాయ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు .

# హెల్మెట్ వాడకంపై షార్ట్ ఫిలిం ప్రారంభించిన సీపీ



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 2 (ప్రజా జ్యోతి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఆర్మూర్ డివిజన్ పరిధిలోని ఏర్గట్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. రాజేశ్వర్ తాను సొంతగా తీసినటువంటి ద్విచక్ర వాహనాలు దారులు హెల్మెట్ తప్పనిసరి వాడాలని ఉద్దేశంతో, హెల్మెట్ గూర్చి షార్ట్ ఫిలిం ఏర్పాటు తీయడం జరిగింది.ఆదివారం షార్ట్ ఫిల్మ్ ను నిజామాబాద్ సిపి పి. సాయి చైతన్య ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతు ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నందున, ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేయడం వల్ల తమ అమూల్యమైనటువంటి ఎన్నో ప్రాణాలు పోతున్నాయని, కావున ద్విచక్ర వాహనాధాలు తప్పనిసరి హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడపాలని తెలియజేశారు. ఈ సందర్భంగా హెల్మెట్ వాడకం తప్పనిసరి అని ఏర్గట్ల ఎస్ఐ షార్ట్ ఫిలిం తీసినందుకు, సిపి ఎస్సైని వారి బృందాన్ని అభినందించడం జరిగింది.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలి


**ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య**



**నిజామాబాద్ రూరల్: నంబర్, 2 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. రైతు పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదని కనీస మద్దతు ధరలు సైతం రైతులు పొందలేకపోతున్నారన్నారు. ఆదివారం ధర్పల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భూమయ్య మాట్లాడుతూ.. అకాల వర్షాలకు తడిసిన ధాన్యం మక్కలు తదితర పంటలను వెంటనే కొనుగోలు చేయాలని రైతులకు సరిపడా టార్పాలిన్లు అందజేయాలని కళ్ళల్లోకి చేరిన ధాన్యానికి రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే, కొనుగోలు కేంద్రాలదే అని అన్నారు. తూకం వేసి ధాన్యాన్ని బయిల్డ్ రైస్ మిల్లులకు తరలించి కొన్న ధాన్యానికి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అన్నారు. దీనితో పాటు 500 బోనస్ను కూడా అందించాలని అన్నారు. జిల్లాలో రైతుల సమస్యలపై రాబోయే రోజుల్లో బలమైన రైతు ఉద్యమాన్ని నిర్మిస్తామని భూమయ్య తెలిపారు. మంచిప్ప 21 ప్యాకేజ్ పనులు ప్రారంభించి గడ్డోలు సెగ్మెంట్ లోని 84 వేల ఎకరాలకు సాగు తాగునీరు అందించాలని అన్నారు. సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీ ని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడిపించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే రబి సీజన్ కు గాను రైతాంగానికి తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారానే నాణ్యమైన విత్తనాలు అందించాలని అన్నారు. దేశంలో ఇప్పటికైనా 90% ప్రైవేట్ విత్తనాల కంపెనీలదే పెత్తనం కొనసాగుతుందని నకిలీ విత్తనాలతో రైతులను నిండా ముంచుతున్నాయి అన్నారు. బహుళ జాతి విత్తన కంపెనీలను అరికట్టాలని రైతును వ్యవసాయాన్ని రక్షించుకోవాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థకు బకాయి పడ్డ 450 కోట్ల రూపాయలు విడుదల చేసి తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థను ఆదుకోవాలని దాని అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ వెలుగులో రాబోయే రోజుల్లో రైతాంగ సమస్యలపై బలమైన రైతు ఉద్యమాన్ని నిర్మిస్తామని భూమయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి మార్క్స్, జిల్లా నాయకులు నిమ్మల భూమేష్, లక్ష్మణ్, దేవదాస్, ఫారుక్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు.

**రెంజల్, నవంబర్ 02 ( ప్రజాజ్యోతి ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా శుక్రవారం బోధన్ శాసనసభ్యులు పి సుదర్శన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా రెంజల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి రాష్ట్ర సలహాదారుగా నియమితులైన శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి ని హైదరాబాద్ లో గల తన నివాసానికి వెళ్లి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్నెస్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు అసాద్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జావిదోద్దిన్, సురేందర్ గౌడ్, ధనుంజయ్,బాబు, రవి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన , మునిపల్లి సాయి రెడ్డి ..

**జక్రాన్ పల్లి , అక్టోబర్ 2 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన సుదర్శన్ రెడ్డి గారిని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయరెడ్డి హైదరాబాద్ లో ని సుదర్శన్ రెడ్డి నివాసంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అప్పల రాజన్న , మాజీ సర్పంచ్ చిన్న సాయా రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు .




# దొంగలించిన సొమ్మును అమ్ముటకు వచ్చిన ఇద్దరు దొంగల అరెస్ట్

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 2 (ప్రజా జ్యోతి):** దొంగతనం జరిగిన 48 గంటలలో కేసు ను చేదించిన ఒకటవ టౌన్ పోలీసులు అతర్ బైగ్ ఏ మీర్జా అతర్ బైగ్ ఏ అత్తు వయస్సు: 21, షేక్ అజ్మాద్ ఏ అహూ వయస్సు: 24, వీరిద్దరిది ఖోజా కాలనీ,నిజామాబాదు. ఇద్దరు నేరస్తులు మందు, సిగరెట్, గుట్కా వంటి చెడు అలవాట్లు బానిసై వారు పని చేయగా వచ్చిన డబ్బులు జల్సా లకు, చెడు అలవాట్లకు సరిపోవడం లేదని ఒంటరిగా కనిపించే వారిని, బెదిరించి, కొట్టి వారి దగ్గర డబ్బులు లేదా ఎవైన విలువైన వస్తువులు దొంగతనం చేస్తూ, ఇళ్ళల్లో దొంగతనాలు చేసి దోచుకున్న డబ్బులతో జల్సాకు, చెడు అలవాట్లకు వాడుకోవచ్చు అనే ఉద్దేశంతో, వారు తేది.31.10.2025 నాడు ఉదయం సుమారు 3 గంటల సమయంలో, ఎరుకలవాడ లోని ఒక ఇంటిలోకి వెళ్లి బీరువాను పగలగొట్టి బంగారు ఆభరణాలు, 1500 రూపాయల నగదును ఒక ఫోన్ ను దోచుకుని వెళ్లారు. అయితే వారు దోచుకున్న సొమ్మును ఎవరికైనా అమ్మాలని ఆదివారం గంజ్ మార్కెట్ లో అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించగా, వారిని పట్టుకొని విచారించగా వారి వద్ద బంగారు ముక్కు పుడక, ఉంగరం, వెండి కడియాలు, ఒత్తులు, వివో 1902 బ్లూ కలర్ స్మార్ట్ ఫోన్,1500 రూపాయలు నగదు దొరికాయి. వాటిని స్వాదినపర్చుకొని, దొంగలను అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేయడమైనది. నిందితులు ఇదువరకే దొంగతనాల కేసులు, హత్యాయత్నం కేసులు ఉన్నాయి. వీరిలో ఒకడు అతర్ బైగ్ నెలన్నర క్రితమే జైలు నుండి లీడర్ విడుదలయ్యాడని, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కేసును చేధించడంలో సీఐ రఘుపతి ఆధ్వర్యంలో వన్ టౌన్ ఎస్సై జి. మహేష్, ఏఎస్ఐ షకీల్, కానిస్టేబుల్ ఎస్. గంగారం, ప్రభురాజ్ లు పాల్గొన్నారు. వీరిని ఏసిపి రాజా వెంకట్ రెడ్డి అభినందించారు.

